e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 14-04-2026 సంపుటి : 1 సంచిక :297 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై చర్చించారు.
- మే నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలన్నారు. దరఖాస్తు నుంచి అనుమతుల వరకు వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాలని సూచించారు.



## ఆ బిల్లు 21వ శతాబ్దంలో అతి ముఖ్యమైన నిర్ణయం

"భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారు. మహిళల రిజర్వేషన్ల బిల్లు అత్యావశ్యకం. బాంబులు..తూటాలకు ఓట్లతో సమాధానమిస్తారు: అమిత్ షా

**భారత సరికొత్త చరిత్ర లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈ 21వ శతాబ్దంలో అతి పెద్ద నిర్ణయాల్లో ఒకదానిని భారత్ తీసుకోబోతోందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఉద్దేశించి సోమవారం దిల్లీలో నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.**



సుదీర్ఘ కాలం తర్వాత ఈ బిల్లు వస్తోంది. ప్రతి పార్టీ దీన్ని ముందుకు తీసుకెళ్లాలి. 2029లోగా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి. ఈ నిర్ణయం మహిళా శక్తి, గౌరవానికి అంకితం. దేశ పార్లమెంట్ ఒక కొత్త చరిత్రను సృష్టించేందుకు దగ్గర్లో ఉంది. సమానత్వంతో కూడిన భారతదేశానికి ఇదొక తీర్మానం. ఇక్కడ సామాజిక న్యాయం నినాదానికే పరిమితం కాదు. అది మన పనిసంస్కృతిలో ఒక భాగం. రాష్ట్ర శాసనసభల నుంచి దేశ పార్లమెంట్ వరకు దశాబ్దాల నిరీక్షణకు తెరదించే సమయం ఆసన్నమైంది. ఆ సమయం ఏప్రిల్ 16, 17, 18" అని మోదీ వెల్లడించారు."గతంలో ఇళ్లు పురుషుల పేర్ల మీదే ఉండేవి. భూమి, దుకాణం, కారు.. ఇలా ఏది చూసుకున్నా మగవాళ్ల పేరుమీదే ఉండేవి. అదంతా సహజమనే భావన ఉండేది. మేం పీఎం ఆవాస్ యోజన తీసుకువచ్చాం.

## నష్టాలతో ముగిసిన సూచీలు



## అమెరికా దిగ్బంధనం వేళ.. హర్మూజ్‌లో 15 భారత నౌకలు



హర్మూజ్ జలసంధిని పూర్తిగా దిగ్బంధిస్తామంటూ అమెరికా చేసిన ప్రకటనతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు రాజుకున్నాయి. ఈ పరిణామాలతో చమురు, గ్యాస్ సరఫరాపై దేశంలో ఆందోళనలు మొదలయ్యాయి. హర్మూజ్ మీదుగా రావాల్సిన 15 భారతీయ నౌకలు ప్రస్తుతం ఈ జలసంధి వద్దే చిక్కుకుపోయాయి.

## డీలిమిటేషన్ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది

**2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది.**



"డీలిమిటేషన్ ప్రక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు.

మహిళలకు రాజకీయ హక్కులు మొట్టమొదట కల్పించిందే కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదట ఓటు హక్కు, తర్వాత రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించిందని చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీలిమిటేషన్‌పై ముఖ్యమంత్రి మాట్లాడారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి.**

## రాష్ట్రపతితో మంత్రి నారా లోకేశ్ భేటీ



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు.

## కేసీఆర్‌కు సీతక్క లీగల్ నోటీసు



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు అంశంపై బీఆర్ఎస్ సోషల్ మీడియాలో నిరాధర ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. తన ప్రతిష్ఠను దెబ్బతీశారని చెప్పారు. ఈ వ్యవహారంతో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు.

## తితిదేకు రూ.1.01 కోట్ల విరాళం

తితిదేకు ఓ సంస్థ భారీ విరాళాన్ని అందించింది. హైదరాబాద్‌కు చెందిన వర్మ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు సోమవారం రూ.1,01,01,116 విరాళంగా అందించారు.



## దోపిడీ సొమ్ము నుంచి వైకాపా పుట్టింది



అమరావతి: అభివృద్ధి, సంక్షేమానికి తెదేపా మార్గదర్శిగా నిలిచిందని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. దోపిడీ సొమ్ము నుంచి వైకాపా పుట్టిందని ఆక్షేపించారు. అవినీతి చేసేందుకే జగన్ సీఎం అయ్యారని విమర్శించారు.

## టీజీఎస్ ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్



ఈ నెల 22 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. మార్చి 13న సమ్మె నోటీసులు ఇచ్చామని.. ప్రభుత్వం, యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆర్టీసీ జేఏసీ తెలిపింది.

## డీలిమిటేషన్‌పై రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు



డీలిమిటేషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదన్నారు. తాము కూడా దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వబోమని చెప్పారు. "2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతుంది. ఈ ప్రక్రియకు రెండేళ్ల సమయం పడుతుంది.

# 104 కుటుంబాలకు 60 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన

**– జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



గాయత్రి వార్తలు

జగ్గంపేట నియోజకవర్గంలోని104 లబ్ధిదారులకు 60 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం రావులమ్మ నగర్ లోని తన క్యాంపు కార్యాల యంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జ్యోతుల నవీన్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం చంద్ర బాబు నాయుడు నిలిచారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలి పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కులం మతం చూడకుండా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు తీసుకువస్తున్నారని ముఖ్యంగా నాయకులు గ్రామాల్లో ఎవరికైనా అనారోగ్యం బారిన పడిన వారిని పరామర్శించి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి గురించి తెలియజేయాలని అదేవిధంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు గ్రామాల్లో తిరిగి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం గురించి తెలియజేయాలని ఆయన అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో 541 మందికి దాదాపు 15 కోట్ల 50 లక్షల రూపాయలు ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు లబ్ధి చేకూర్చామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు సాయి తేజ, జీను మణిబాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, పిల్లా చంటిబాబు, కందుల చిట్టిబాబు, రేఖ బుల్లి రాజు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, కన్నబాబు, ఉంగరాల రాము, కుంచే రాజా, జాస్తి వసంత్, బొల్లం రెడ్డి రామకృష్ణ, ముసిరెడ్డి నాగేశ్వరరావు, ఉప్పలపాటి బుల్లెబ్బు పాఠం శెట్టి రవి, య ర్రంశెట్టి బాబ్జి సర్వసిద్ధి లక్ష్మణరావు, పీల మహేష్, పురం శెట్టి శివాజీ, రామకుర్తి నరసింహ అధిక సంఖ్యలో కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యులుగా నియమితులైన శుభ సందర్భంగా

**– అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం చేసిన పాలచర్ల నాగేంద్ర చౌదరి**



గాయత్రి వార్తలు

స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా ప్రతి సోమవారం పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు. టిడిపి యువనేత, భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి కి అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యులుగా నియమితులైన సందర్భంలో ఈ వారం ఆయన ఆర్థిక సహాయంతో 500 మందికి ఉచితంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అతి తక్కువ డబ్బులు తీసుకుని అన్నా క్యాంటీన్లో అన్నదానానికి సహకరిస్తున్నానని ఈ వారం నాకు కూటమి ప్రభుత్వం, మా నాయకులు ఆశీస్సులతో నాకు అన్నవరం బోర్డు సభ్యుడుగా నియమించిన సందర్భంగా 500 మందికి అన్నదానం నిర్వహించామని అన్నారు. జ్యోతుల నెహ్రూ స్ఫూర్తితో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు అనేకం చేస్తున్నానని పేదవారికి ఆకలి తీర్చుటలో వచ్చే ఆనందం మరుపు రానిదని వచ్చేవారం ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభించేశీదుకు చర్యలు తీసుకుంటున్నారని నాగేంద్ర చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, శీను మణిబాబు జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, పీలా మహేష్, బద్ది సురేష్, నాగిరెడ్డి అనిల్, వాన శక్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18 న రామచంద్రపురంలో ఉద్యోగ మేళా

గాయత్రి వార్తలు

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిర్మూలన కోసం వారం వారం రామచంద్రపురం ఉపాధి భవన్లో నిర్వహించే 41 వ జాబ్ మేళాలో భాగంగా ఈనెల 18 న శనివారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించ బడుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అనంతపురం, పెనుగొండ లో ఉన్న ప్రముఖ కియా సంస్థ నందు మరియు దాని అనుబంధ సంస్థలైన ఎస్ జె జి వికాస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలలో డిప్లమా మరియు బీటెక్ చదివిన 30 సంవత్సరాల లోపు పురుష అభ్యర్థులకు 18 నుంచి 20 వేల జీతంతో పాటు ఉచిత భోజన రవాణా సదుపాయంతో ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ నందు ఉద్యోగముల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతుంది. అదేవిధంగా స్థానికంగా రామచంద్రపురంలో గోదావరి సోలార్ కంపెనీ నందు 18 నుంచి 30 సంవత్సరాల లోపు స్త్రీ అభ్యర్థులకు టెలికాలర్లను 18 నుంచి 30 సంవత్సరాల పురుష అభ్యర్థులకు మార్కెటింగ్ నందు 12 నుంచి 15 వేల జీతంతో పనిచేసే విధంగా టెలికాలర్ మరియు మార్కెటింగ్ స్టాఫ్ కొరకు ఇంటర్వ్యూ నిర్వహించబడుతున్నాయి. మార్కెటింగ్ స్టాఫ్ కు వారు అనుభవాన్ని ఆధారంగా కూడా జీతం లభించును . మరిన్ని వివరాలకు 9515481671 ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరు. అర్హులైన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం కోరుతున్నారు .

# కుండలేశ్వర స్వామి దేవస్థానం లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ముమ్మడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు

గాయత్రి వార్తలు





నియోజకవర్గంలోని ప్రసిద్ధ కుండలేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి సంబంధించి రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు .ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా అన్నదాన సత్రం, భక్తుల కోసం వసతి గదులు, ఆధునిక టాయిలెట్లు తదితర సౌకర్యాలు నిర్మించబడనున్నాయి. ఈ నిధులు గోదావరి పుష్కరాల నిధుల ద్వారా మంజూరు చేయబడినవి. ఈ కార్యక్రమానికి అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ , ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ , ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణ మరియు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల పునరుద్ధరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక వాతావరణం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అలాగే, ముమ్మిడివరం నియోజకవర్గానికి భారీ ఎత్తున నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు దేవాదాయ శాఖ మంత్రి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తరువాత భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనం, వసతి ఏర్పాట్లు కలగనున్నాయని, ప్రాంతీయంగా ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోదేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులు , కూటమి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు , తదితరులు పాల్గొన్నారు .

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ..ఫిర్యాదుల స్వీకరణ సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాలు.**



గాయత్రి వార్తలు

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మొత్తం 31 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు –10, కుటుంబ కలహాలు –11 , ఇతర విభాగాలకు చెందినవి – 10. ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ, "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఏడు రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని, వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి శ్రద్ధ తో పని చేస్తున్నారని తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 24 కేసులను నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు

గాయత్రి వార్తలు

జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఉత్తర్వులు ప్రకారము, కాకినాడ పట్టణంలో , రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలని ఉద్దేశంతో సోమవారం కాకినాడ ట్రాఫిక్ 1 అండ్ 2 పోలీస్ స్టేషన్ పరిధిలో, త్రాగి వాహనం నడుపుతున్న వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి "24" కేసులను నమోదు చేసినట్లు ట్రాఫిక్ 1 , ట్రాఫిక్ 2 సి ఐ లు ఎన్ రమేష్ , డి రామారావు తెలిపారు . వీరిని మూడవ ప్రత్యేక జ్యూడిషల్ రెండవ తరగతి మేజిస్ట్రేట్ కోర్ట్ కాకినాడ నందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ చింతా నాగేంద్రరావు కోర్టులో మొత్తం 24 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు శిక్ష విధించడం అయినది.

1) ట్రాఫిక్ 1 పి ఎస్ పరిధిలో – 10న, 2) ట్రాఫిక్ 2 పి ఎస్ పరిధిలో – 14 మొత్తం = 24 కేసులు . 07 కేసులలో జైలు శిక్ష విధించారు . 03 కేసులలో 03 రోజుల చొప్పున, 02 కేసులలో 02 రోజుల చొప్పున, 02 కేసులలో 01 రోజు చొప్పున,

జైలు శిక్ష విధించిన్నారు .17 మందికి ఒక్కొక్కరికి రూ. 10,000/– చొప్పున, మొత్తం. రూ.. 1,70,000/– జరిమానా విధించి నట్లు రమేష్ , రామారావు లు తెలిపారు .

# "ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్" కూటమి ప్రభుత్వం లక్ష్యం-మంతెన వెంకటరమణ

**– ఉత్తరకంచిలో సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ..**



గాయత్రి వార్తలు

ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచిలో ఐసిడిఎస్ సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరకంచి తాజా మాజీ సర్పంచ్ మంతెన వెంకటరమణ హాజరై "ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్" కూటమి ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల్లో పోషకహార అవగాహన పెంచడం మనందరి బాధ్యత అన్నారు. సిడిపివో పద్మావతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లులు ఏ విధమైన పోషకాహారం తీసుకోవాలి, చిన్న పిల్లలను ఎలా సంరక్షించాలి అనే అంశాలపై వివరించారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అలాగే 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లల మెదడు అభివృద్ధి 80 శాతం వరకు ఈ దశలోనే జరుగుతుందని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లలపై ప్రేమ, శ్రద్ధ చూపించాలని తెలిపారు. పిల్లలను జంక్ ఫుడ్స్కు దూరంగా ఉంచడంతో పాటు మొబైల్ ఫోన్ వినియోగం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు శీరం శ్రీను, అంగన్వాడి టీచర్లు రత్నం, పద్మ, మేరీ కుమారి మరియు గర్భిణీ స్త్రీలు, తల్లులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**– సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.హాజరత్తయ్య**






గాయత్రి వార్తలు
సింగరాయకొండ.డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా వెయ్యి కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేస్తున్నటువంటి. వై బ్రాండ్స్ కలాం ఆర్గనైజర్. విజయ్ కలం ను ఆయన అభినందించారు. తిరుపతి నుండి ప్రారంభమైన ఈ సైకిల్ యాత్ర ఏప్రిల్ 22న విశాఖపట్నంలో ముగుస్తుందని విజయ్ కలం తెలిపినారు.మాదకద్రవ్యాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు బాధ్యతని. సాంత్వనా డైరెక్టర్ జయకుమార్. తెలిపారు. ఈ సందర్భంగా వీరికి సింగరాయకొండలో ఘన స్వాగతం పలికారు. వారికి అన్ని వసతులు ఏర్పాటు చేసి న సింగరాయకొండ సిఐ కి వారు ధన్యవాదాలు తెలిపారు. తదుపరి రైజ్ కాలేజీలో భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## మైలవరం హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టేబుల్ టెన్నిస్ క్రీడ ప్రారంభం



గాయత్రి వార్తలు
లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాయామ విద్యా విభాగం నందు ఈ సంవత్సరం నుండి నూతనంగా టేబుల్ టెన్నిస్ క్రీడా పరికరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇల్లా రవి చేతులమీదుగా ప్రారంభించారు అని ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి తెలియజేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ సంధాన నిదుల నుండి పీఎం ఉష పథకం ద్వారా క్రీడాభివృద్ధి కొరకు ఈ క్రీడను కూడా వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు అంతేకాకుండా ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ కళాశాల నందు విద్యతో పాటు క్రీడలకు కూడా సముచిత స్థానాన్ని కల్పిస్తున్నామని తద్వారా విద్యార్థులు శారీరక ,మానసిక స్థితి మెరుగుపడి చదువుల యందు కూడా చక్కగా రాణిస్తారని అభిలాషించారు .కావున కళాశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ క్రీడా విభాగం నందు కూడా పథకాలు సాధించాలని ఆకాంక్షించారు

## తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజవర్గ మాజీ ఇంచార్జ్ కోమటి సుధాకర్ కి జన్మదిన శుభాకాంక్షలు

గాయత్రి వార్తలు
మైలవరం నియోజవర్గంలో అందరూ మెచ్చుకునే పేద ప్రజలను అభిమానించే మైలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కోమటి భాస్కరరావు తనయుడు,5 రూపాయల హాస్పిటల్ పెట్టి పేద ప్రజల కోసం సేవ చేసిన లికోమటి సుధాకర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. ఈ కార్యక్రమం మొదట కోమటి సుధాకర్ రావు ఇంటి ఆవరణలో ఘనంగా కేక్ కట్ చేశారు తరువాత భాస్కర్ నగర్ కాలనీలో కూడా కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వెల్వడం టి డి పి గ్రామం నాయకులు పెద్దలు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు



## ప్రజలు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలి

**– జిల్లాలో ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన సేవలు అందించే దిశగా చర్యలు చేపట్టాలి**
**– ప్రజల సమస్యలకు ఇచ్చే పరిష్కారం వారు పూర్తిగా సంతృప్తి చెందే విధంగా ఉండాలి**
**– భీమవరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామం ఓ స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ డాక్టర్ కె.సి.హెచ్. అప్పారావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువ, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వరరావు, తదితర అధికారులు పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఈరోజు పి.జి.ఆర్.ఎస్‌లో 160 అర్జీలు, రెవెన్యూ క్లినిక్‌లో 38 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, అధికారులు అందిన ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా వ్యవహరించి, నిర్ణీత గడువులోపుగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారం నాణ్యతతో ఉండి, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యను లోతుగా అర్థం చేసుకుని పరిష్కరించాలని సూచించారు. ప్రతి సోమవారం పి.జి.ఆర్.ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్‌లో అందిన అర్జీలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రత్తిపాడులో ఐసిడిఎస్ సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ

గాయత్రి వార్తలు
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు గ్రామంలో ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రత్తిపాడు సెక్టార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ ఈ నెల 9 నుండి 23 తేదీ వరకూ ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో 15 రోజులు పాటు ఈ పోషణ పక్వాడ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.5వ రోజు కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు గ్రామంలో అంగన్వాడీ సెంటర్ నందు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ బాలింతలు 6 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లల తల్లులకు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.అనంతరం బాలింతలకు పోషక పదార్థాలను అందించారు.చిన్నారులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే ప్రక్రియ అంగన్వాడి కేంద్రాల ద్వారానే ప్రారంభమవుతుందని తెలిపారు.చిన్నారులకు 2 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు వ్యసనాలైన ఐస్ క్రీం,చక్కెర వంటి పదార్థాలకు,స్క్రీన్ టీవీ మొబైల్ ఫోన్ వంటి వాటికి దూరంగా ఉంచాలని కోరారు.తమ తమ పిల్లలకు ఇంటి లోపల మరియు బయట ప్రదేశాలలో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.దీని ద్వారా శారీరక నైపుణ్యాలు మెరుగుపడతాయని సామాజిక భావోద్వేగ వికాసం



పెరుగుతుందన్నారు.మంచి పోషకాలు అందించాలని దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మెదడు అభివృద్ధికి సహాయపడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు,సూపర్వైజర్ ఎన్ వరలక్ష్మి,ఎంపీపీ స్కూల్ హెడ్ మాస్టర్ పాపయ్య,ఐసిడిఎస్ టీచర్లు,హెల్పర్లు,పలువురు గర్భిణీలు బాలింతలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## కురిచేడు ఆర్డబ్ల్యూఎస్ వాటర్ స్కీమ్ పథకంలో అవకతోకలపై సమగ్ర విచారణ జరపాలి

**– ఆర్డబ్ల్యూఎస్. ఏఈ రసూల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి**
**– జనసేన నాయకుడు ములకాల సుబ్బారావు**

గాయత్రి వార్తలు
కురిచేడు. 1 జూన్ 2025 నుండి 12 ఏప్రిల్ 2026 వరకు ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ద్వారా చేసిన పనులు అన్నిటిపై సమగ్ర విచారణ జరపాలి అని. కురిచేడు మండలంలో ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ద్వారా గ్రామాలలో వాటర్ స్కీమ్ పథకం మంచినీటి సరఫరా చేయవలసి ఉండగా గ్రామాలలో అరకొర



పనులు చేయిస్తూ బిల్లులు మార్చుకుంటూ నీటి సరఫరా పంపిణీలో విఫలమయ్యారు.పూర్తి వివరాల్లోకెళ్తే మండలంలోని దేకనకొండ గ్రామంలో గత నాలుగు నెలల నుంచి నీటి సరఫరా చేయకుండా ప్రజాధనాన్ని చెక్కుల రూపంలో మార్చుకుంటూ సురక్షితమైన తాగునీరు అందించకుండా కాలం గడుపుతున్న కురిచేడు. ఏఈ. ని వెంటనే సస్పెండ్ చేయాలని జనసేన నాయకుడు ములకాల సుబ్బారావు.ఎమ్మార్పీఎస్ కురిచేడు మండల అధ్యక్షుడు కంభంపాటి జోసెఫ్.ఇరువురు కలిసి మండల అభివృద్ధి అధికారి సత్య ప్రసాద్.కి వినతి పత్రం అందజేశారు అధికారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కురిచేడు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బరిగల రుతుబాబు.జనసేన పార్టీ నాయకులు సోమవరపు శాంసన్, చెన్నం శెట్టి గురునాథం.మేకల రాంబాబు.పరిమిశెట్టి చలమయ్య తదితరులు ఉన్నారు.

## మెట్టుచింత-ఉలిగోగుల రోడ్డుపై జరుగుతున్న ప్రచారం అవాస్తవం

**– ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన నాయకులు**
**– స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం**
**– సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో రోడ్లకు మహర్దశ**

గాయత్రి వార్తలు
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం సొసైటీ అధ్యక్షులు,జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు ధర్మవరంలో ఆయన నివాసంలో ఆదివారం సాయంత్రం జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ధర్మవరం,లింగంపర్తి సొసైటీల అధ్యక్షులు దాసం శేషారావు, పెంటకోట మోహన్,శంఖవరం,ప్రత్తిపాడు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్, రామకుర్తి కామేష్ మాట్లాడుతూ మెట్టుచింత,ఉలిగోగుల రోడ్డు నిర్మాణంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించారు.స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని స్పష్టం చేసారు.మెట్టుచింత-ఉలిగోగుల రోడ్డులో క్వాలిటీ కంట్రోల్ చెకింగ్ కోసం తాత్కాలికంగా తీసిన గొయ్యిని చూపిస్తూ కొంతమంది సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.సంబంధిత అధికారులు కూడా ఆ రోడ్డుని పరిశీలించి ఎలాంటి నాణ్యత లోపం లేదని స్పష్టం చేశారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మరియు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని



విధంగా అభివృద్ధి జరుగుతోందని అన్నారు.ముఖ్యంగా మట్టి రోడ్లు కూడా లేని గ్రామాల్లో సైతం బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా జరగడాన్ని జీర్ణించుకోలేకనే అసత్య ప్రసారాలు చేస్తున్నారన్నారు.దుష్ప్రచారాలు చేసినా కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఆగదని,ప్రజలకు ఉపయోగపడే పనులు కొనసాగుతూనే ఉంటాయని జనసేన నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంగిరెడ్డి మణికంఠ,పలివెల వెంకటేష్,మాగాపు వీరబాబు,అచ్చే వీరబాబు,తేజ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమీక్ష

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై సోమవారం స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం,అనుమతుల్లో సులభతరం,అనవసరపు పర్మిషన్ల నియంత్రణపై చర్చ సాగింది.కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ ,సీఎం ముందు ఉంచారు.స్టీల్ సెక్రటరీ ప్రతిపాదనలపై రాష్ట్రానికి చెందిన వివిధ శాఖలఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్ష నిర్వహించారు.

800కు పైగా ఉన్న నిబంధనలను 100లోపునకు తీసుకురావాలని సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.పర్మిషన్లు, లైసెన్సులను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని సీఎం సూచించారు. ప్రజల భద్రత, పర్యావరణం వంటి అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయంలో రాజీ పడకూడదని స్పష్టీకరించారు.వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.అటవీ చట్టాలను వీలైనంత మేరకు సరళీకరించాలని కేంద్ర బృందానికి సీఎం సూచించారు.ఫైర్ సేఫ్టీకి సంబంధించి నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర నిబంధనలు పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలని సీఎం సూచించారు.ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవిత కాలం చెల్లుబాటు కావాలని ముఖ్యమంత్రి చెప్పారు.మే నెలాఖరులోగా డి-రెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని,ఆ మేరకు ఆర్డినెన్సులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.దరఖాస్తు నుంచి అనుమతుల వరకూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలని,ఫేజ్-2 అమలు తర్వాత పరిశ్రమల అనుమతులకు,ఏర్పాటుకు ఇప్పుడున్న ప్రక్రియలో 40 శాతం మేర సమయం తగ్గాలని సీఎం సూచించారు.పరిశ్రమలకు అనుమతులు, నిబంధనలను సడలించే విషయంలో తమ ప్రతిపాదనలకంటే రాష్ట్రం చాలా ముందుందని కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ చెప్పారు.తాము ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్



డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి వివరించారు.ప్రజలకు సేవలు అందించడం కోసం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాన్ని అవలంభిస్తున్నట్టు సీఎం వెల్లడించారు.డి-రెగ్యులేషన్ ఫేజ్-3ను చేపడుతున్నారా అని స్టీల్ సెక్రటరీని సీఎం అడిగారు.జూన్ నెల నుంచి ఫేజ్-3పై పని చేస్తామని స్టీల్ సెక్రటరీ చెప్పగా,ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఏఐ టూల్స్ వినియోగానికి పెద్ద పీట వేయాలని స్టీల్ సెక్రటరీకి సీఎం సూచించారు.డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్, అవేర్-2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థలను తాము వినియోగిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి.

# సిలికాన్ వ్యాలీ కి ధీటుగా క్వాంటం వ్యాలీ

**- మార్కుల కోసం కాకుండా జ్ఞానాన్ని పెంపొందించుకోడానికి పోటీ పడండి**
**- తల్లితండ్రులు, గురువులకు గౌరవం తీసుకువచ్చేలా క్యారెక్టర్ ను తీర్చిదిద్దుకోవాలి**
**- విద్యతో పాటు నైపుణ్యం శిక్షణ ఇచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం - రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సిలికాన్ వ్యాలీ ని ధీటుగా 'క్వాంటం వ్యాలీ ' ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో నెలకొల్పుతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. భీమడోలు లోని సోమవారం జరిగిన శ్రీ మాధురి జూనియర్ కాలేజీ, ఒకేషనల్ కళాశాల 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రాన్ని టెక్నాలజీ హబ్ గా రూపుదిద్దేందుకు గూగుల్, అసెంచర్, టాటా



వంటి దిగ్గజ సంస్థలతో రాష్ట్రంలో 'క్వాంటం వాలీ' టెక్నాలజీ ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారన్నారు. గతంలో ఉన్నత విద్య పేదవారికి అందని ద్రాక్ష వంటిదని, కానీ కూటమి ప్రభుత్వం విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నదన్నారు. విద్యపై దృష్టి కేంద్రీకరించడం మాత్రమే విద్యార్థుల వంతు అని, వారి ఉన్నత విద్యకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం వారికి అందిస్తుందన్నారు. విద్యతో పాటు యువతకు నైపుణ్యం శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. మార్కుల కోసం కాకుండా తమలో జ్ఞానాన్ని పెంపొందించుకుని ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు కృషిచేయాలన్నారు. విద్యతోపాటు విద్యార్థులు నైతిక ప్రవర్తన నేర్చుకోవాలన్నారు. తమను కన్న తల్లితండ్రులు, విద్య చెప్పిన గురువులకు గౌరవం తీసుకువచ్చేలా తమ క్యారెక్టర్ ను తీర్చిదిద్దుకుని ఉజ్వల భవిష్యత్తు పొందాలన్నారు. చెడు మార్గం ప్రారంభంలో కొంత సంతోషాన్ని ఇచ్చినా, భవిష్యత్తును నాశనం చేస్తుందని, విద్యార్థి దశలో మంచి మార్గంలో వెళితే ఉన్నత స్థానం శాశ్వతంగా వారి స్వంతమవుతుందన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో విద్యను అభ్యసించేలా ఒత్తిడి లేని విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ప్రతిభ ఉన్న ఎప్పుడూ అవకాశాలు లభిస్తాయని, విద్యార్థులు తాము కోరుకున్న స్థాయికి చేరాలంటే విద్యార్థి దశలో విద్యపైనే దృష్టి పెట్టాలన్నారు. ప్రతీ మండలంలో కూడా ఇంటర్నెట్ ప్రొవైడర్స్ ని అభివృద్ధి చేయాలనీ ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యపై దృష్టి పెట్టి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ప్రతీ విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీరామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ కర్రే ప్రేమ్ కుమార్, స్థానిక ప్రముఖులు కె. పెద్దిరాజు, డి.ఎస్. గిరి, పుల్లారావు, ప్రసాద్, రామ్ తులసమ్మ, శాస్త్రి, రాంమూర్తి, కృష్ణకుమారి, ఉమామహేశ్వరరావు, మూర్తి, ప్రభృతులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మంత్రి పార్థసారథి బహుమతులను అందజేశారు.

# సరస్వతి పుత్రులకు ప్రశంసల వెల్లువ

**- నవోదయ, సైనిక్ స్కూళ్లలో సీట్లు సాధించిన విద్యార్థులకు సత్కారం**
**- నవోదయలో గడ్డం భవేష్, సైనిక్ లో కాటూరి కార్తికేయ చేరికలు సుగమం**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం పెదరావిగూడెం గ్రామంలో విద్యావంతులు ఉన్నప్పటికీ కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను కార్పోరేట్ స్కూళ్ల ల్లో చదివించలేని దుస్థితి.జీవనోపాధికోసం స్థానికంగా ఉన్న జామాయిల్ "నర్సరీ"లలో పొద్దస్తమానం పనులు చేస్తేనే అయిదు వేళ్లు నోట్లోకి వెళ్ళలేని పరిస్థితి. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి మూలాన్నే కొంతమంది విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నారని,చదువుకు దూరంగ ఉంటున్నారని విమర్శలు వస్తున్న సమయంలో...అలాంటి పరిస్థితులను అధికమిస్తూ పెదరావిగూడెంకు చెందిన ఇద్దరు విద్యార్థులు నవోదయ, సైనిక్ పాఠశాలల్లో సీట్లు సాధించి చదువులో మాకు మేమే సాటి అని నిరూపించారు.

**వివరాల్లోకి వెళితే...**

2026 -27 విద్యా సంవత్సరానికి నవోదయ ఫలితాలలో పెదరావిగూడెం ఎమ్ పి యు పి ఎస్ పాఠశాల నుండి గడ్డం భవేష్ అనే విద్యార్థి నవోదయలో సీటు సాదించగా,కాటూరి కార్తికేయ అనే విద్యార్థి సైనిక్ ఎంట్రన్స్ లో సీటు సాధించి,అందరిని అబ్బుర పరిచారు. ఉపాధ్యాయుల మార్గదర్శకాలు...తల్లిదండ్రుల ప్రోత్సాహకాలు...చిన్నారుల శ్రమలు కలిసి విద్యార్థుల బంగారు భవిష్యత్ కు మార్గము సుగమమైంది. ఆ ఇద్దరు విద్యార్థులు పెదరావిగూడెం ప్రభుత్వపాఠశాలలోనే 1వ తరగతి నుంచి చదువుకుంటున్నారు. ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, వీళ్ళలో ఉన్న నైపుణ్యాన్ని,ఎంట్రన్స్ పరీక్షలకు ఎలా శిక్షణ పొందాలో గుర్తించి, తల్లిదండ్రులను పిలిపించి చదువులో ఉన్నటువంటి విలువలను, నవోదయ,సైనిక్ పాఠశాలల గురించి శిక్షణ ఇప్పిస్తే భవిష్యత్ బాగుంటుందని తెలియజేశారు. స్పందించిన తల్లిదండ్రులు వెంటనే గురువులు చెప్పిన ట్యూషన్ సెంటర్లో విద్యార్థులకు 6 నెలలు శిక్షణ ఇప్పించారు.మొదటి ప్రయత్నం లోనే సీటు సాధించడం గొప్ప విషయమని తల్లిదండ్రులను,ఎమ్ పి యు పి ఎస్ పాఠశాల





ఉపాధ్యాయులను పలువురు ప్రశంసించారు.ఉపాధ్యాయుల నమ్మకాలను, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడానికి ఎంతో శ్రమించి నవోదయ,సైనిక్ పాఠశాలల్లో సీట్లు సాధించిన భవేష్,కార్తికేయలతోపాటు వారి తల్లిదండ్రులైన చెన్నారావు, వెంకటేశ్వర్లు లను గ్రామస్తులు శాలువాలను కప్పి సత్కరించారు.ఆ ఇద్దరు విద్యార్థులను స్ఫూర్తి గా తీసుకుని, మిగతా విద్యార్థులు చదువుల్లో రాణించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.



# బెట్టింగ్ లు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**- వేలేరుపాడు మండల ఎస్సై నవీన్ కుమార్ హెచ్చరిక**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

వేలేరుపాడు మండల పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపనున్నట్లు,విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ సీజన్‌లో ప్రత్యేక నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై పి. నవీన్ కుమార్ తెలిపారు.క్రికెట్ బెట్టింగ్ లు, మొదట సంతోషాన్ని కలిగించినా, తరువాత జీవితాలు నాశనమవుతాయని,బెట్టింగ్స్‌లో అప్పుల బారిన పడి, ఆత్మహత్యలకు పాల్పడితే కుటుంబాలు చిన్నా భిన్నమవుతాయని తెలియజేశారు.ఇప్పటికే పలువురిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు.ప్రజలు జూదాలు, బెట్టింగ్స్ నిర్వహించినా, పాల్గొన్నా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వారి సమాచారాన్ని ఇచ్చి పోలీసులకు సహకరించాలిఅని అన్నారు.ఈ సంవత్సరంలో పోలీస్ స్టేషన్‌లో పరిధిలో కోడి పందాలు, పేకాట, క్రికెట్ బెట్టింగ్‌పై పలు కేసులు నమోదు అయ్యాయిఅని తెలియజేశారు.మార్పుకు మేము సైతం కృషి చేస్తున్నాం అని అలాగే ప్రజలు కూడా భాగస్వాములై సమాజ శ్రేయస్సుకు సహకరించండి అని ఎస్సై కోరారు.

# రోడ్డు నిర్మాణ పనులపై ఎమ్మెల్యే నిరంతర పర్యవేక్షణ

**- ఆర్ బి అధికారులకు పలు సూచనలు చేస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



ఏలూరు, చింతలపూడి ప్రధాన రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ నిరంతర పర్యవేక్షిస్తున్నారు.సోమవారం లింగపాలెం మండలం పర్యటనలో భాగంగా రహదారి నిర్మాణ పనుల నాణ్యత ప్రమాణాలపై నిశిత పరిశీలనచేసి ఆర్ అ బి అధికారులకు పలు సూచనలు చేశారు.రోడ్డు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని పరివేక్షక సిబ్బందికి ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.రోడ్డు మార్జిన్ లను కూడా నాణ్యతతో విశాలంగా ఉంచాలని,వాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా నిర్మాణపు పనులు శాశ్వత ప్రతిపాదికన చేయాలని ఎమ్మెల్యే సూచనలు సలహాలు ఇచ్చారు.

# రైతుల త్యాగ ఫలితమే అమరావతి

**- ఐదుకోట్ల ఆంధ్రుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం**
**- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కృతజ్ఞతలు తెలిపిన ఏపూమంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు.**
**- పోరాడి సాధించుకున్నది చిరస్థాయిగా గుర్తుండిపోతుందన్న రాష్ట్రపతి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



ఢిల్లీ:ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్రకు దేశ ప్రథమపౌరురాలు సాక్షి సంతకం కావడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అయిన రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన బిల్లుకు దేశమంతా ఒక్కటై మద్దతు ఇవ్వగా, రాజముద్ర వేసి అమరావతికి శాశ్వతత్వం కల్పిస్తూ శాసనం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆంధ్రులు జేజేలు పలుకుతున్నారు. మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-మా రాజధాని అమరావతి అని ఆంధ్రజాతి సగర్వంగా తల ఎత్తి చాటేలా చారిత్రక అమరావతి రాజధాని చట్టంపై సంతకం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు రాష్ట్రపతి భవన్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు. విభజనతో కోలుకోని విధంగా ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని, రాజధాని లేని రాష్ట్రంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని గుర్తించి.. ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా అమరావతిని రాజధానిగా నిర్ణయిస్తూ చట్టం చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముగారికి ఆంధ్రజాతి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమరావతి చరిత్ర-సంస్కృతి-రాజధానిలో పూర్తయిన నిర్మాణాలు, రైతుల ఉద్యమం, మాస్టర్ ప్లాన్ ప్రకారం మొత్తం నిర్మాణాలు పూర్తయితే అమరావతి రాజధాని ఎలా ఉంటుందో సూచించే ఊహాచిత్రాలు, పర్యావరణహిత నిర్మాణ విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని ఎంపీలతో కలిసి లోకేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అమరావతి కి శంకుస్థాపన చేసింది ప్రధాని నరేంద్ర మోదీ, 2024 లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమరావతి పనులు పునః ప్రారంభించింది ప్రధాని నరేంద్ర మోదీ అని రాష్ట్రపతికి వివరించారు.

## చంద్రబాబు పిలుపు... రైతుల త్యాగఫలం

రాజధాని ఏర్పాటు కోసం చంద్రబాబునాయుడు పిలుపుతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాల భూములు రైతులు త్యాగం చేశారని, గత పాలనలో వారిపై దాడులు జరిగినా, అక్రమ కేసులు పెట్టినా, శాంతియుతంగా రాజధాని కోసం ఉద్యమించారని రాష్ట్రపతికి లోకేష్ వివరించారు. కోట్లాది ప్రజల కోరిక అయిన అమరావతి చట్టం తన హయాంలో రూపొందడం సంతోషంగా ఉందని, రైతులు రాష్ట్రంపై ప్రేమతో రాజధాని నిర్మాణం కోసం తమ భూమిని ఇచ్చారని రాష్ట్రపతి రైతుల త్యాగాలను కొనియాడారు. పోరాడి సాధించుకున్నది చిరస్థాయిగా గుర్తుండిపోతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని ఆయన దూరదృష్టితో రాష్ట్రాన్ని, రాజధాని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనించాలని, రాజధాని పనులు నిర్విఘ్నంగా కొనసాగాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ప్రధాని మోదీ లేఖ రాశారు.మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుకు మద్దతివ్వాలని వినతి ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో ఎంపీలకు విప్ జారీ చేసినట్లు బీజేపీ అధిష్ఠానం తెలిపింది.లోక్ సభ, రాజ్యసభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.